కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చెక్కులను పంపిణీ చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాసరెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్

బాన్సువాడ, జనవరి 27 : బాన్సువాడ, నస్రుల్లాబాద్, మోస్రా మండలాల్లోని 181 మంది లబ్ధిదారులకు బాన్సువాడలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో బీర్కూర్ ఏఎంసీ చైర్పర్సన్ శ్యామల, వర్ని ఏఎంసీ చైర్మన్ సురేశ్‌బాబా, తహసీల్దార్ వరప్రసాద్, మోస్రా భాస్కర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, డాక్టర్ అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంగాధర్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం

బాన్సువాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి.. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీలు, చదువులో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి షేక్ సలాం, కళాశాల అధ్యాపకులు ఇక్బాల్, కశాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఎజాస్, శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలపై పోచారం సమీక్ష..

బాన్సువాడ రూరల్, జనవరి 27 : శ్రీరాం నారాయణ్‌ఖేడియ (ఎస్ఆర్ఎన్‌కే)ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటై 25 ఏండ్లు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించేందుకు సోమవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి కళాశాల అధ్యాపక బృందం, పూర్వ విద్యార్థులతో కలిసి సమీక్షా సమావేశాన్ని కళాశాల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 27న నిర్వహించే కళాశాల సిల్వర్ జుబ్లీ వేడుకలను వైభవంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ బాల్‌రాజు, కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల స్వామి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు మహేందర్, సభ్యులు సుజాత, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, ప్రశాంత్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

బాన్సువాడ టౌన్, జనవరి 27 : హైదరాబాద్‌లో ఈ నెల 28న హిమాయత్‌నగర్ బొమ్మిడి నాగిరెడ్డి గార్డెన్స్‌లో తలపెట్టిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఆర్టీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శంకర్ కోరారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు కౌసర్, మహమూద్, ఏసయ్య, ఫరీద్, మనోహర్, సలీం, కరీం తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కులను కాపాడాలి

■ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డీ.సీహెచ్.వీఆర్ఆర్ వరప్రసాద్

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డీ.సీహెచ్.వీఆర్ఆర్ వరప్రసాద్

కామారెడ్డి, జనవరి 27 : మానసిక దివ్యాంగుల హక్కులను పరిరక్షించి వారి అభ్యున్నతికి చేయూతనివ్వాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్.వీ.ఆర్.ఆర్ వరప్రసాద్ అన్నారు. జిల్లా కోర్టు భవనంలో వలంటీర్లకు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసిక దివ్యాంగుల పరిరక్షణ, అభివృద్ధి కోసం మనోన్యాయ్ పేరుతో లీగల్ సర్వీస్ యూనిట్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. రాజ్యాంగంలోని మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ 2017 ప్రకారం మానసిక దివ్యాంగులకు అందాల్సిన పథకాలు, సేవలను వివరించారు. దివ్యాంగులను నిర్లక్ష్యం చేయరాదని, వారికి సరైన చికిత్స అందిస్తే సాధారణ పౌరులుగా మారే అవకాశం ఉందని సూచించారు. వారిని కించపరచడం, దూరం పెట్టడం లాంటి చర్యలకు ఉపక్రమిస్తే చట్టరీత్యా శిక్షార్హులని తెలిపారు. మానసిక దివ్యాంగులను గుర్తించి వారికి న్యాయపరంగా అందాల్సిన సేవలను ఇవ్వడానికి సుముఖంగా ఉన్నట్లు తెలిపారు.

పిల్లలోని మానసిక రుగ్మతలను గుర్తించి సరైన చికిత్స అందించాల్సి బాధ్యత మనపై ఉందని అన్నారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సేవా సంస్థలు మానసిక దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేస్తున్నాయని సూచించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ నాగరాణి, సైకాలజిస్ట్ డాక్టర్ వివేక్, డాక్టర్ శశిధర్, తెలంగాణ విశ్వ విద్యాలయం దక్షిణ ప్రాంగణం సోషల్ వర్క్ విభాగం సహాయ ఆచార్యుడు డాక్టర్ అంజయ్య, జువెనైల్ జస్టిస్ బోర్డు మెంబర్ రమణ, విఠల్ రావు, లైఫ్ ఫర్ బ్లైండ్ సెక్రటరీ సయీద్ నబీ, సీడబ్ల్యూసీ మెంబర్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతుల ఆవిష్కరణ

రీయింబర్స్‌మెంట్ గోడప్రతులను ఆవిష్కరిస్తున్న బీసీ విద్యార్థి సంఘ నాయకులు

కామారెడ్డి, జనవరి 27 : హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 30వ తేదీన నిర్వహించే బీసీ విద్యార్థుల సమర శంఖారావం గోడప్రతులను బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించే సమర శంఖారావానికి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం అధ్యక్షుడు వినోద్ నాయక్, కిషన్, సందీప్ నాయక్, గణేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో పోషణ లోపంపై శిక్షణ

నస్రుల్లాబాద్‌లో అవగాహన కల్పిస్తున్న ఏపీఎం జగదీశ్

పెద్ద కొడప్‌గల్/నస్రుల్లాబాద్/ రాజంపేట్, జనవరి 24 : పెద్ద కొడప్‌గల్‌లోని ఐకేపీ కార్యాలయంలో వీవోఏ, గ్రామ సంఘం సభ్యులకు పిల్లల్లో పోషణ లోపం తగ్గించడం, నివారించడంపై జిల్లా మాస్టర్ ట్రైనర్ రాంనారాయణ గౌడ్ సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం లో ఐదేండ్ల లోపు పిల్లల్లో పోషకలోపం పెరుగుతున్నదని, దీంతో వారిలో శారీరక పెరుగుదల, మానసిక వికాసం బలహీనపడుతున్నదన్నారు. పిల్లల్లో పోషణ లోపాన్ని సాధారణ ఆరోగ్యం, పోషకాహార పద్ధతులను అనుసరించి పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం ధూప్‌సింగ్, సీసీలు స్వామిగౌడ్, బాలాజీ, మహిళలు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్‌లోని ఐకేపీ కార్యాలయంలో పిల్లల్లో పోషణలోపం తదితర అంశాలపై వీవోఏలు, గ్రామ సంఘం సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎంలు జగదీశ్, గంగాధర్, సీసీ మోహన్ కుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వాణి, వీవోఏలు రాజంపేట మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో వీవోఏలు, గ్రామ సంఘాల సభ్యులకు శిక్షణ ఇచ్చినట్లు డీపీఎం రమేశ్‌బాబు తెలిపారు. మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్, ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్, రమేశ్, భాగయ్య, స్వామి, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భిక్కనూరు, జనవరి 27 : మండలంలోని బస్వాపూర్‌కు చెందిన దశరథ్ ఇటీవల మృతి చెందాడు. గ్రామానికి చెందిన యూత్ ఫర్ యూనిటీ సభ్యులు వారి కుటుంబాన్ని సోమవారం పరామర్శించి, గ్రామస్తులు, యూత్ ఫర్ యునిటీ సభ్యుల నుంచి సేకరించిన రూ.15,200 బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

కామారెడ్డి,జనవరి 27 : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. కామారెడ్డి సమీకృత కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వచ్చే ఫిర్యాదులను రెవెన్యూ అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో 71 ఫిర్యాదులు స్వీకరించామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో రంగనాథ్‌రావు, జడ్పీ సీఈవో చందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రాజంపేట తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారని తహసీల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. నాలుగు పథకాలకు సంబంధించిన దరఖాస్తులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారని తహసీల్దార్ తెలిపారు.

ఈ నెల 29 జాబ్ మేళా

కామారెడ్డి, జనవరి 27 : జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 29వ తేదీ బుధవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులోని రూం నంబర్ 121లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి మధుసూదన్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డిలోని ప్రముఖ వరుణ్ మోటార్స్ అండ్ పేటీఎంలో పలు పోస్టులకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్, మెకానికల్ ఇంజినీర్ అర్హతకలిగి ఉండాలని తెలిపారు. 18 నుంచి 30 ఏండ్ల యువతీ యువకులు జాబ్‌మేళాకు హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు బయోడేటాతోపాటు విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, ఫొటోలతో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9885453222, 7093339893, 7671974009 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

29న రగ్బీ బాలబాలికల జట్ల ఎంపిక

కామారెడ్డి, జనవరి 27 : జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో (అండర్-15) ఈ నెల 29వ తేదీన రగ్బీ బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక నిర్వహించనున్నట్లు రగ్బీ జిల్లా, రాష్ట్ర సెక్రటరీ నీలం రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా బాలబాలికల జట్లు ఎంపికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు 2009 నుంచి 2011 మధ్య జన్మించి ఉండాలని సూచించారు. తమ ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకొని ఉదయం 9 గంటల వరకు హాజరు కావాలని తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కాటేవాడితండాలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

గాంధారి, జనవరి 27: మండలంలోని కాటేవాడి తండాలో ఐదు లక్షల రూపాయల ఎమ్మెల్యే నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను సోమవారం నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టాలని, ప్రతి రోజూ నీటితో క్యూరింగ్ చేయాలని, సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పరమేశ్, విండో చైర్మన్ సాయికుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సంజీవ్, ఎంపీటీసీ తూర్పు రాజు, నాయకులు పాల్గొన్నారు.

పోచారం గ్రామంలో..

పోచారంలో సీసీ రోడ్డు పనులుప్రారంభించిన నాయకులు

పెద్దకొడప్‌గల్, జనవరి 27 : మండలంలోని పోచారం గ్రామంలో సీసీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని నాయకు లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, VENKAT REDDY CHINTHAKUNTA S/o. Gangaram (Old name) R/o. H.No.2-68/1, Mohammadapur (V), Bibipet (M), Kamareddy (Dist), I Have changed my name as CHINTHAKUNTA VENKATA RAMULU S/o. Gangaram (New Name)
NTZ-334446

WANTED

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాత పింఛను విధానం అమలు చేయాలి

పిట్లం తహసీల్దార్ దశరథ్‌కు వినతి పత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

నాగిరెడ్డిపేట/ఎల్లారెడ్డిరూరల్/లింగంపేట/మద్నూర్/పెద్దకొడప్‌గల్/బాన్సువాడ/నస్రుల్లాబాద్/కామారెడ్డి / బీబీపేట్, జనవరి 27: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏకీకృత పింఛను విధానం రద్దు చేసి పాత పింఛను విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ సోమవారం నాగిరెడ్డిపేట మండల పీఆర్టీయూ టీఎస్ నాయకులు తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు వాసుదేవారావు, ఉపాధ్యక్షుడు సుకుమార్‌గౌడ్, కార్యదర్శి వినిల్‌కుమార్, నాయకుడు ప్రసాద్ తదితరులు ఉన్నారు. ఎల్లారెడ్డి పీఆర్టీయూటీఎస్ ఉద్యోగులు ఎల్లారెడ్డి పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ చరణ్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. యూపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ పీఆర్టీయూటీఎస్ నాయకులు లింగంపేట తహసీల్దార్ నరేందర్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ మండలశాఖ అధ్యక్షుడు రవీంద్ర శర్మ, ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సురేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్‌గౌడ్, మహిళా కార్యదర్శి పద్మ తదితరులు ఉన్నారు. మద్నూర్ మండల పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తహసీల్దార్ ముజీబ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శివరాం, నాయకులు భీం, సాయిలు, రాజేందర్, నాగనాథ్ తదితరులు ఉన్నారు. పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో పీఆర్టీయూ నాయకులు తహసీల్దార్ దశరథ్‌కు వినతిపత్రం అందజేశారు. పిట్లం తహసీల్ కార్యాలయంలో పీఆర్టీయూ నాయకులు తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. పీఆర్టీయూ మండలఅధ్యక్షుడు బన్సీలాల్, నాయకులు పాల్గొన్నారు. పీఆర్టీయూ ఆధ్వర్యంలో బాన్సువాడ తహసీల్దార్ వర ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బాన్సువాడ అర్బన్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి రవీందర్, రూరల్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర బాధ్యులు నరహరి, హమీ ద్ తదితరులు ఉన్నారు. నస్రుల్లాబాద్‌లో ఉపాధ్యాయులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పీఆర్టీయూ మండలాధ్యక్షుడు హన్మాండ్లు ఉపాధ్యాయులు సంజీవులు, శ్రీనివాస్, భూషణ్, రమేశ్, హన్మాండ్లు, సంజీవ్ తదితరులు ఉన్నారు. పీఆర్టీయూ ఆధ్వర్యంలో కామారెడ్డి తహసీల్దార్ జనార్దన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ కామారెడ్డి మండలం అర్బన్, రూరల్ అధ్యక్షులు రమణ, హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శి స్వామి, కృష్ణారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మాణిక్యం, గోవర్ధన్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు. బీబీపేటలో తహసీల్దార్ సత్యనా రాయణకు పీఆర్టీయూ మండల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. పీఆర్టీయూ బీబీపేట ప్రధాన కార్యదర్శి బాలకిషన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విశ్వ మోహన్, రాజుకుమార్, రఘువరెడ్డి, మహిపాల్, దేవ య్య, రాజిరెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

గాంధారిలో ర్యాలీ నిర్వహిస్తున్న డ్రైవర్లు, పోలీసులు

గాంధారి, జనవరి 27: వాహనాలను నిడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటంచాలని గాంధారి ఎస్సై అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంట్లో భాగంగా అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి ఆధ్వర్యంలో గ్రామస్తులు, ఆటో డ్రైవర్లతో కలిసి ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమనిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడుపకూడదని, ఫోర్‌వీల్ వాహనాలు నడిపేవారు తప్పకుండా సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని ఆయన సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు, ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక

నాగిరెడ్డిపేట, జనవరి 27: మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై ప్రజావేదిక ఏర్పాటు చేయనున్నట్లు ఏపీవో సాయిలు సోమవారం తెలిపారు. మండలంలో 2023-2024 సంవత్సరంలో రూ.3.10 కోట్లతో ఉపాధి హామీ పనులు చేపట్టామన్నారు. వాటిపై ఈ నెల 21 మంచి 27 వరకు గ్రామాల వారీగా సామాజిక తనిఖీ సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీల న చేపట్టి గ్రామసభలు పూర్తి చేసినట్లు చెప్పారు. మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు ప్రజావేదిక ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

కొనసాగుతున్న బడి బయటి విద్యార్థుల సర్వే

లింగంపేట, జనవరి 27: మండలంలోని ఆయా గ్రామాల్లో బడి బయటి విద్యార్థుల గుర్తింపు సర్వే కొనసాగుతున్నట్లు ఎంఈవో షౌకత్ అలీ తెలిపారు. 15 రోజులుగా మండలంలోని ఆయా క్లస్టర్లలో సీఆర్పీలు బడి బయటి విద్యార్థులను గుర్తించి వారి వయస్సును బట్టి ఆయా పాఠశాలలు, 14 నుంచి 19 ఏండ్లు ఉన్న విద్యార్థులను ఓపెన్ ఇంటర్‌లో చేర్పిస్తున్నట్లు చెప్పారు. సోమవారం రాంపల్లి కొన తండాలో నలుగురు విద్యార్థులను గుర్తించినట్లు తెలిపారు. సర్వేలో సీఆర్పీలు సత్యనారాయణ, గంగాధర్, విజయ్, రాజు, సంగాగౌడ్ పాల్గొన్నారు.

డ్రాప్ అవుట్ పిల్లల గుర్తింపు..

నిజాంసాగర్, జనవరి 27 : మండలంలోని నర్సింగ్‌రావుపల్లి హబిటేషన్ పరిధిలో బడి మానేసిన ముగ్గురు విద్యార్థులు మతేలి, ఆరాధ్య, హర్షితను డ్రాప్ అవుట్ పిల్లలుగా గుర్తించి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల నర్సింగ్‌రావుపల్లిలో ఒకటో తరగతిలో చేర్పించామని సీఆర్పీ శ్రీధర్‌కుమార్ తెలిపారు. ఆయన వెంట హెచ్ఎం దేవీసింగ్, పిల్లల తల్లిదండ్రులు ఉన్నారు.

ఆస్తిగొడవలతో

దాడిచేసిన ఒకరిపై కేసు నమోదు

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 27: ఆస్తిని అమ్ముకునే విషయంలో గొడవపడి దాడిచేసిన ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేశ్ సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని గండిమాసానిపేట్ గ్రామానికి చెందిన తిరిచి బాబు అనే వ్యక్తి కూలి పని చేసుకుంటూ జీవించేవాడు. బాబుకు అతని అన్న తిరిచి బాలయ్య పొలం అమ్ముకునే విషయంలో మనస్పర్థలు వచ్చాయి. పొలం అమ్మనీయకుండా అడ్డు పడుతున్న తమ్ముడు తిరిచి బాబుపై కోపం పెంచుకున్న అన్న తిరిచి బాల య్య, అతని భార్య అనసూజ ఆదివారం రాత్రి సమయంలో తమ్ముడి ఇంటికి వచ్చి కర్రలతో తమ్ముడికి, తమ్ముడి భార్య అయిన శోభను కొట్టగా, ఇద్దరికీ గాయాలయ్యాయి. శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేశ్ తెలిపారు.

మాజీ మంత్రి, ఎమ్మెల్సీని కలిసిన మాజీ జడ్పీటీసీ

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డితో మాజీ జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి

నాగిరెడ్డిపేట, జనవరి 27: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డిని నాగిరెడ్డిపేట మాజీ జడ్పీటీసీ సభ్యుడు మనోహర్‌రెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో పార్టీల రాజకీయాలు, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి పుంజుకున్నట్లు, తిరిగి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టంకడతారని చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భం గా వారిని శాలువాతో సత్కరించినట్లు మనోహర్‌రెడ్డి చెప్పారు.

బహుమతుల అందజేత

ఆవాస ప్రాంత పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంఈవో

రామారెడ్డి, జనవరి 27 : మండలంలోని ఉప్పల్‌వాయి ఇటుక బట్టీల వద్ద ఏర్పాటు చేసిన ఆవాసప్రాంత పాఠశాల విద్యార్థులకు కామారెడ్డికి చెందిన మీనాక్షి షాపు యజమాని వెంకటేశం సోమవారం బహుమతులు అందజేశారు. బహుమతులను ఎంఈవో ఆనంద్‌రావు అందజేశారు.

టాపర్‌కు సన్మానం

పదోతరగతి టాపర్‌ను సన్మానిస్తున్న దాత విఠల్

లింగంపేట, జనవరి 27: మండలంలోని నల్లమడుగు గ్రామానికి చెందిన ఆదిబా అనే విద్యార్థినికి గ్రామానికి చెందిన కొండ విఠల్ గోల్డ్‌మెడల్ అందించారు. గత ఏడాది పదోతరగతిలో టాపర్‌గా నిలిచిన అదీబాకు గోల్డ్‌మెడల్‌తోపాటు రూ.వెయ్యి నగదు అందించి శాలువా కప్పి సన్మానించారు. పాఠశాల హెచ్ఎం కోటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భారీ అండాశయ కణతి తొలగింపు

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 27: 7 కిలోల అండాశయ కణతిని తొలగించడం ద్వారా మహిళను కాపాడినట్లు డాక్టర్ రవీంద్రమోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహ్మద్‌నగర్ మండలం గున్కుల్ గ్రామానికి చెందిన అబేదాబేగం 6నెలలుగా కడుపునొప్పితో బాధపడుతూ ఎల్లారెడ్డి పట్టణంలోని సూపర్ స్పెషాలిటీ దవాఖానకు జనవరి 25న